ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
సోమవారం 03, జులై 2023 8 పేజీలు



# జిల్లాలో పోలీస్ యాక్టు అమలు

## జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో శాంతి భద్రత దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించేందుకు జూలై 31 వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్టు 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్‌యాక్టు 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజన్‌లో పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుండి అమలలో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజన్.... వివరాలు 2లో

2 లో..



వివరాలు 2 లో..

# బ్యాంక్ క్రాప్ లోన్ వడ్డీ కింద రైతు బంధ్... కట్

అన్నదాతలకు తప్పని తిప్పలు

ఆందోళనలో రైతులు

## తమకు సమాచారం ఇవ్వకుండానే పాత బకాయిల కింద జమ

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుబంధు పథకం అన్నదాతలకు ఓ వరంలా ప్రవేశ పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని రైతులకు వ్యవసాయ పెట్టుబడి సహాయం కింద ప్రభుత్వం అందిస్తే బ్యాంక్ అధికారులు మాత్రం శాపతంగా మారుతున్నారు.

# రాష్ట్రంలో మొదలైన.. ఎన్నికల సందడి




- వ్యూహ ప్రతి వ్యూహాలతో వేడెక్కుతున్న రాష్ట్ర రాజకీయాలు..
- ఓటర్ నాడి పట్టేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్న రాజకీయ పార్టీలు..
- సొంత పార్టీలలోనే వ్యతిరేఖపవనాలు, మారబోతున్న సమీకరణాలు
- కులాలు, వర్గాల పేరుతో ఓట్ల రాజకీయాలు
- కలలో కూడా నెరవేరని హామీలతో ఊదరగొడుతున్న నాయకులు
- అధికారమే లక్ష్యంగా ప్రధాన పార్టీల హడావిడితో ముందుగానే మొదలైన ఎన్నికల సందడి
- అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిజేపి అధికారం కోసం తహతహలాడుతున్నాయి
- దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రచార వ్యూహాన్ని కొనసాగిస్తున్న అధికార పార్టీ

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలన్ని అధికారాన్ని ఏ విధంగా హస్తగతం చేసుకోవాలో వ్యూహరచన చేస్తున్నాయి. ముచ్చటగా మూడోసారి అధికార పీఠాన్ని చేజిక్కించుకోవాలని, హ్యాట్రిక్ సాధించాలని దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ 21 రోజుల పాటు పండగలా క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తుంది. రోజుకో ఎత్తుగడతో అన్ని వర్గాలను అన్ని కులాలకు ప్రత్యేక ప్యాకేజిలను ప్రకటిస్తూ ముందుకు సాగుతుంది. అందరికి దగ్గర అవ్వాలనే ప్రయత్నం ఫలిస్తుందా? అటు దేశ రాజకీయాల్లోనూ, ఇటు రాష్ట్ర రాజకీయాల్లోను చక్రం తిప్పాలని అధినాయకుడు ప్రయత్నిస్తున్నాడు. పార్టీ నేతల్లో కొంత అసంతృప్తి ఉన్న అపరచానిక్యుడుగా పేరు తెచ్చుకున్న రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల వ్యూహాన్ని ఏ విధంగా అమలు పరుస్తారో వేచి చూడాల్సిందే

2లో...

# బీజేపితోనే తెలంగాణ అభివృద్ధి



2 లో..










# బ్యాంక్ క్రాప్ లోన్ వడ్డీ కింద రైతు బంద్ కట్..!

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుబంధు పథకం అన్నదాతలకు ఓ వరంలా ప్రవేశ పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు సహాయాన్ని రైతులకు వ్యవసాయ పెట్టుబడి సహాయం కింద ప్రభుత్వం అందిస్తే బ్యాంక్ అధికారులు మాత్రం శాపతంగా మారుతున్నారు. ఇంద్రవెల్లి, సిరికొండ తదితరల మండలంలో రైతుబంధు కింద జమ అయినా డబ్బులను క్రాప్ లోన్ వడ్డీ కింద నేరుగా బ్యాంక్ అధికారులు జమా చేస్తున్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి కింద సాయం చేయాలన్న ఉద్దేశంతో రైతు బంధు పథకాన్ని ప్రవేశ పెట్టేతే రైతుల ఖాతాలోకి మాత్రం చేరడం లేదు. రైతుబంధు డబ్బులు ఎలాగో వస్తాయని ఆశతో అప్పులు చేసి మరి విత్తనాలు కొన్నారు. అయితే బ్యాంక్



అధికారులు మాత్రం క్రాప్ లోన్ వడ్డీ కింద రైతు బంధు డబ్బులు జమ చేస్తున్నారని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. తెచ్చిన అప్పులు తీర్చలేక మరింత అప్పులు పాలవుతున్నారు. ఖరీఫ్ సీజన్ విత్తనాలు, ఎరువులు కొనడానికి డబ్బులు లేక అన్నదాతలు సతమతమవుతున్నారు. బ్యాంక్ రుణాలు మాఫీ చేస్తామన్ని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటి వరకు రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంక్ అధికారులు రైతుబంధు డబ్బులను తమ బ్యాంక్ ఖాతా కింద జమ చేయడంతో అన్నదాతలు కన్నీరు మునిరయ్యారు. ఏదేమైనా అన్నదాతలకు మాత్రం తిప్పలు తప్పడం లేదు. రైతుబంధు వ్యవసాయ పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తే మీరు ఎలా క్రాప్ లోన్ వడ్డీ కింద జమ చేస్తున్నారని పలువురు అన్నదాతలు బ్యాంక్ అధికారుల తీరును ఆగ్రహిస్తున్నారు. ప్రజాప్రతి నిధులు, అధికారులు స్పందించి రైతు బంధు సహాయాన్ని రైతులకు అంద విధంగా సహకరించాలని రైతులు కోరుతున్నారు.

# రాష్ట్రంలో మొదలైన ఎన్నికల సందడి

**-వ్యూహ ప్రతి వ్యూహాలతో వేడెక్కుతున్న రాష్ట్ర రాజకీయాలు..**
**ఓటర్ నాడి పట్టేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్న రాజకీయ పార్టీలు..**
**-సొంత పార్టీలలోనే వ్యతిరేఖపవనాలు, మారబోతున్న సమీకరణాలు..**
**-కులాలు, వర్గాల పేరుతో ఓట్ల రాజకీయాలు..**
**-కలలో కూడా నెరవేరని హామీలతో ఊదరగొడుతున్న నాయకులు...**
**-అధికారమే లక్ష్యంగా ప్రధాన పార్టీల హడావిడితో ముందుగానే మొదలైన ఎన్నికల సందడి**
**-అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిజెపి అధికారం కోసం తహతహలాడుతున్నాయి.**
**-దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రచార వ్యూహాన్ని కొనసాగిస్తున్న అధికార పార్టీ**


ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలన్ని అధికారాన్ని ఏ విధంగా హస్తగతం చేసుకోవాలో వ్యూహరచన చేస్తున్నాయి. ముచ్చటగా మూడోసారి అధికార పీఠాన్ని చేజిక్కించుకోవాలని, హ్యాట్రిక్ సాధించాలని దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్దిని వివరిస్తూ 21 రోజుల పాటు పండగలా క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తుంది. రోజుకో ఎత్తుగడతో అన్ని వర్గాలను అన్ని కులాలకు ప్రత్యేక ప్యాకేజిలను ప్రకటిస్తూ ముందుకు సాగుతుంది. అందరికి దగ్గర అవ్వాలనే ప్రయత్నం ఫలిస్తుందా? అటు దేశ రాజకీయాల్లోనూ, ఇటు రాష్ట్ర రాజకీయాల్లోను చక్రం తిప్పాలని అధినాయకుడు ప్రయత్నిస్తున్నాడు. పార్టీ నేతల్లో కొంత అసంతృప్తి ఉన్న అపరచానిక్యుడుగా పేరు తెచ్చుకున్న రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల వ్యూహాన్ని ఏ విధంగా అమలు పరుస్తారో వేచి చూడాల్సిందే

**--గెలుపే లక్ష్యంగా రాష్ట్రంలో బలపడుతున్న కాంగ్రెస్...**

రేవంత్ రెడ్డి పీసీసీ పీఠాన్ని అధిష్టించిన తర్వాత కొంతమంది సీనియర్ నాయకులు ఆయన రాకను వ్యతిరేకించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు కార్యకర్తల మద్దతు బలంగా ఉంది. రేవంత్ వచ్చాకే కాంగ్రెస్‌లో కొత్త జోష్ వచ్చింది. అంతర్గత కుమ్ములాటలు ఎలా ఉన్నా, ఈసారి ఖచ్చితంగా అధికారాన్ని చేపట్టాలని గట్టి సంకల్పంతో ఉంది. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు కొత్త సంకేతాలను పంపించింది. ఈ గెలుపు తర్వాత జూపల్లి, పొంగులేటి వంటి బలమైన నాయకులు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపడం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుంది. ఇదే ఊపుతో తెలంగాణలో కూడా అధికారాన్ని హస్తగతం చేసుకో వాలని తహతహ లాడుతున్నారు. కొంత కాలంగా పార్టీ శ్రేణుల, కార్యకర్తల కార్యకలాపలతో చురుకుగా ముందుకు సాగుతుంది. దీనికి తోడు భట్టి విక్రమార్క పాదయాత్ర కార్యకర్తల్లో, నాయకుల్లో నూతన ఉత్సాహానికి నాంది పలికింది. అంతర్గత కుమ్ములాటలు పక్కన పెట్టి కలిసి నడుస్తామనే పార్టీ శ్రేణుల్లో కలిగిస్తున్నారు. చాలా చోట్ల జాతీయ నాయకులతో బహిరంగ సభలు ఏర్పాటు చేసి పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహన్ని నింపింది. ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి చేరికలుండడం పార్టీ బలోపేతానికి సంకేతంగా భావించవచ్చు.

**-తెలంగాణ రాష్ట్రం పై బిజెపి అధినాయకత్వం ప్రత్యేక దృష్టి....**




“నమో” మంత్రం ఈసారైనా తెలంగాణలో అధికారాన్ని తెచ్చి పెట్టగలదా? బిజేపిలో బలమైన నాయకత్వం లేకపోవడం వల్ల తెలంగాణలో కొంత వెనుకబడి ఉన్నారనే చెప్పవచ్చు. పార్టీ నాయకులు రోడ్‌షోలు, భారీ బహిరంగ సభలు నిర్వహించాలని వ్యూహరచన చేస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని ఓటమిని తెలంగాణ రాష్ట్రం పై పడకుండా జాగ్రత్తలు వహిస్తున్నారు. ఈ పార్టీలో కొత్త చేరిక లేకపోగా, బిజేపి నుండి కాంగ్రెస్‌లోకి కొంతమంది వలస వెళ్లడం జాతీయ పార్టీకి ఎదురదెబ్బే? కొన్ని ప్రాంతా లలో పార్టీలో అంతర్గత కలహాలు పొడ చూపటం బాహాటంగా ఒకరినొకరు నిందించు కోవడం ప్రజల్లోకి ఎలాంటి సంకేతాలు పంపు తాయో ఎదురు చూడాలి. ఏది ఏమైనాప్పటికిని తెలంగాణలో బిజేపి అధికారాన్ని చేపట్ట బోతుందనే విషయాన్ని ప్రజల్లోకి గట్టిగా పంపిం చాలనే ప్రయత్నం సాగుతుంది. ఇప్పుడున్న పరిస్థితులను, పార్టీల స్థితిగతులను పరిశీలించి నట్లయితే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వేడి, సందడి మొదలైందని భావించవచ్చు. ఈ సమీకరణాలు ఏ పార్టీకి తోడవుతాయో బలాన్ని చేకూర్చుతాయో, ఓటరు నాడి పట్టడం వారి మానసిక స్థితిని ఊహించడం కష్టమే? ప్రజలు ఎవరికి పట్టం కడతారనేది వేచి చూడాల్సిందే?

## ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

ఓదెలు,ప్రభాతవార్త :

ఓదెలు మండలం పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు శివశత్తుల పూలకాలతో ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం ఆదివారం కావడంతో ఓదెల మల్లన్నను కోరుకోగానే కొంగు బంగారం



చేసే దేవుడు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దర్శించుకోవడానికి ఇతర జిల్లా నుండి కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి పట్నాలు బోనాలు పుట్టి వెంట్రుకలు అభిషేకాలు అర్చనలు కోడను కట్టుట మొదలగు మొక్కు బడులను స్వామి వారికి సమ ర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌ కర్యాలు కలకుండా ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ ధర్మకర్తలు ఆలయ ఈవో బి.సదయ్య,ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేసినారు.

## జిల్లాలో పోలీస్ యాక్టు అమలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో శాంతి భద్రత దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించేందుకు జూలై 31 వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్టు 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్‌యాక్టు 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజన్‌లో పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుండి అములలో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజన్ పోలీస్ ఉన్నత అధికారుల నుండి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు, నిషేధిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు, ప్రేలుడు పదార్థాములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చికాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్‌లను మరియు జన సమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం, రాళ్లను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం, లౌడ్ స్పీకర్‌లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము, నియమాలు, ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్టు 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పి పేర్కొన్నారు.

## బీజేపితోనే తెలంగాణ అభివృద్ధి

**.. మధ్యప్రదేశ్ రాష్ట్ర భాజపా ఇంచార్జి మురళీధర్‌రావు**

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** కాగజ్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సిర్పూర్ నియోజకవర్గ మహజన్ సంపర్క్ అభియాన్ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా మధ్య ప్రదేశ్‌రాష్ట్ర, భారతీయ జనతా పార్టీ ఇంచార్జి పి. మురళీధర్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీధర్‌రావు మాట్లాడుతూ మహజన్ సంపర్క్ అభియాన్ అంటే నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు తెలియజేయడమని, నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశం చాలా అభివృద్ధి చెందిందన్నారు. బీజేపి ప్రభుత్వం ప్రజల కోసం న్యాయం, ధర్మం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ స్కీంలు తీసుకొస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలలో స్కాంలు కన్పిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, ఆత్మారాం నాయక్, కొంగ సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాళిదాస్ ముజుందర్, పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ధోని శ్రీశైలం, చెర్ల మురళీ, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారి, మాజీ మంత్రి తిలావత్, రాష్ట్ర, జిల్లా, మండలాల మోర్చా నాయకులు, అధ్యక్షులు, శక్తికేంద్ర, బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ని సన్మానించిన ఎలిగేడు ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి ప్రభుత్వ ఆసు పత్రిలో డయాలసిస్, డైగ్నోష్టిక్స్ యూనిట్స్ ని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సమ క్షంలో డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణని శాలువాతో సన్మానించిన ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు.

# ఇలా వేస్తే అలా పాడవుతున్నాయి...!!!

- నాసిరకంగా సీసీ రోడ్డు పనులు
- నాసిరకంగా పనులు చేసి చేతులు దులుపుకుంటున్న కాంట్రాక్టర్లు
- కుభీర్ మండల కేంద్రంలోని పలు కాలనీలలో కంకరతేలి వెక్కిరిస్తున్న సీసీ రోడ్డు
- పర్సంటేజీ మత్తులలో సంబంధిత అధికారులు

కుభీర్, ప్రభాతవార్త :







గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం మంజూరైన నిధులతో కొందరు నాసిరకంగా పనులు చేస్తూ నిధులు కాజేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందు కు నిదర్శనం కుభీర్ మండల కేంద్రంలో ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరుచేసిన నిధులతో పలు కాలనీలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. పనులు నాణ్యత లోపంతో చేయడంతో రోడ్డు వేసిన వారం రోజులకే కంకరతేలి అధ్వానంగా తయారయ్యె రోడ్డు వేసినప్పటి నుంచి క్యూరింగ్ చేయకపో వడంతో కంకరతేలి నడవడానికి వీలు లేకుండా మారాయి. సంబంధిత కాంట్రాక్టర్లు నాణ్యత లోపంతో పనులుచసి జేబులు నింపు కుంటున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. సంబం ధిత కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చినా అధికారులు పనులవైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. పర్సంటేజీల కోసమే అధికారులు పనిచేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పలు కాలనీలో సీసీ రోడ్డులో పనులు చూసే కాలనీవాసులు నవ్వుకుంటున్నారు. ఇలా వేస్తే అలా పాడవుతున్నాయని సీసీ రోడ్డును చూసి ప్రతీ ఒక్కరూ చర్చించుకుంటున్నారు. ఇప్పట ికైనా సంబంధిత అధికారులు పర్సంటేజీల మత్తు నుంచి బయటపడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు దుర్విని యోగం కాకుండా చూడఆలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా మహాలక్ష్మి బోనాల పండుగ

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ సమీపంలో గల బంగల్‌పేట్ మహాలక్ష్మి అమ్మవారికి ఆదివారం రోజు కుమ్మరులు అషాడమాస తొలి బోనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మహాలక్ష్మి అమ్మవారికి బోనాలను తలపై పెట్టుకుని భాజాభజంత్రీల నడుమ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆషాడమాసంలో అమ్మవారికి తొలి బోనాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని వారు పేర్కొన్నారు. బోనాలు సమర్పించిన అనంతరం వారు స హపంక్తి భోజనాలు చేశారు.

## జనగర్జనకు కదంతొక్కిన కాంగ్రేస్ శ్రేణులు

నెల్లికుదురు, జూలై 2, ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీ ఖమ్మంలో తలపెట్టిన జనగర్జన సభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి అగ్రశ్రేణి నాయకులు, నాయకులు,కార్యకర్తలు పలువురు ఉత్సహాంగా కదంతొక్కుతూ నెల్లికుదురు మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా నుండి వేర్వేరు వాహానాల్లోను,అదే విదంగా మండ లంలోని మండలం నలు మూలల నుండి వేలాధిమంది తరలివేళ్ళారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎదెల్ల యాదవరెడ్డి,ఇట్టి దేవేందర్‌రెడ్డి, కుమ్మరికుంట్ల మౌనేందర్,తూళ్ళ ప్రణయ్,గొల్లపెల్లి ప్రభాకర్, సలుగు పూర్ణచందర్,వరిపెల్లి పూర్ణచందర్, ఎడ్ల ఆగారెడ్డి,ఆకుల నాగయ్య,కోల యాకయ్య,శేరు వెంకటమల్లు,పయ్యావుల బిక్షం,గుగులోతు బాలాజీ నాయక్, మల్లయ్య,డొనికెన బిక్షపతి, శ్రీశైలం,జాగిరి యాకసాయిలు, ఎల్లారెడ్డి,గుగులోతు బాస్కర్, కిషన్‌నాయక్ లతోపాటు పలువురు ఉన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

కడెం, ప్రభాతవార్త :



మండలంలోని నర్సాపూర్ గ్రామం నుంచి లింగాపూర్ గ్రామం వరకు రెండుకోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యాంనాయక్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి రోడ్ల నిర్మాణం జరుగుతుందని, ఇంకా కొన్ని గ్రామాలకు కేంద్ర అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ గిరిజనులకు ప్రత్యేక అభివృద్ధి పంథాలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్త, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ రఫిక్, రైతు సమితి మండల అధ్యక్షులు జీవన్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మెన్ సతీష్, సర్పంచ్ బాదురావు, నాయకులు ఆకుల లచ్చున్న, శివయ్య, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయనిధి

సంగెం, జూన్ 2, ప్రభాతవార్త

నిరుపేద కుటుంబాలకు సిఎం సహాయనిధి అపన్నహాస్తంగా మారిందని పర్కాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కితాబిచ్చారు. ఆదివారం నియోజకవర్గంలోని సంగెం, గీసుకొండ,ఖిలా వరంగల్‌కు మండలాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు వైద్య సహాయం కోసం 25మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి నుండి రూ.11లక్షల 16వేల విలువైన చెక్కులను ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార వైద్య సహాయం అందించి ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ మాత్రమే అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేక నిదులను కేటాయిస్తూ వారి జీవన మనుగడకోసం పెద్దపీఠ వేశరన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల జడ్పిటీసి గూడ సుదర్శన్ రెడ్డి,గీసుకొండ జడ్పిటీసి పోలీస్ ధర్మరావు, ఏనుమాముల మార్కెట్ మాజీ చైర్మెన్ చింత సదానందం,సంగెం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పసునూటి సారంగపాణి, మాజీ ఎంపిపిలు చొల్లేటి వీరాచారి,కె సదానందం, మండల బిఆర్ఎస్ నాయకులు బి రమేష్, బుట్టి కుమారస్వామి, గీసుకొండ మండల నాయకులు రడము భారతి,అయా మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## ఖానాపూర్‌లో పర్యటించిన శర్మన్ నాయక్

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఆదివారం రోజు పర్యటనలో భాగంగా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ మండలం సింగాపూర్ గ్రామపంచాయతీలోని గోండుగూడెం గ్రామంలో పెద్దలతో సమావేశమై వారి సమస్యలను రిటైర్డ్ కలెక్టర్ శర్మన్ నాయక్ అడిగి తెలుసుకున్నారు. అలాగే వారితో సమావేశమై మాట్లాడుతూ భవిష్యత్తులో వారి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని, ఒక అవకాశం ఇస్తే వారికి అన్నివిధాలుగా ఆదుకుంటామని చెప్పడం జరిగింది.

## నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీపార్టీ ఇంచార్జి కన్వీనర్‌గా సయ్యద్ హైదర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జి కన్వీనర్‌గా సయ్యద్ హైదర్‌ని తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కన్వీనర్‌గా స్థానిక నిర్మల్ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇంచార్జి కన్వీనర్ డా.దిద్ది సుధాకర్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్నందుకు గాను అతని సేవలను గుర్తించిన అధిష్టానం సయ్యద్ హైదర్‌ని నిర్మల్ జిల్లా ఇంచార్జి కన్వీనర్‌గా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం సయ్యద్ హైదర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అప్పగించిన ఈ బాధ్యతను వమ్ముచేయకుండా నిస్వార్థంగా పార్టీ అభివృద్ధికై అహర్నిషలు కృషి చేస్తానని ఆయన అన్నారు. నాకు ఈ బాధ్యతలు అప్పగించడానికి సహకరించినటువంటి అందరికి ప్రత్యేకంగా ఎడివి సుభాష్ రాథోడ్, ఆదిలాబాద్ పార్లమెంటరీ ఇంచార్జి, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, బుర్ర రాముగౌడ్, రాష్ట్ర కోర్ కమిటి సభ్యులకు ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

## కిషన్ నాయక్‌ను పరామర్శించిన పైడిపల్లి రవీంధర్‌రావు

కడెం, ప్రభాతవార్త :



గత వారం రోజుల క్రితం హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో ఇటీవలే అనారోగ్యంపాలై గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి భుక్యా కిషన్ నాయక్ ఎపిపిఎస్‌సి మాజీ చైర్మెన్ పైడిపల్లి రవీంధర్‌రావు, ఎంపిపి అలెగ్జాండర్, కడెం గంగారాం, మాజీ ఎంపిటిసి ఖానాపూర్, నాయకులు సుధాకర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, దిల్దార్ నగర్‌లో పరామర్శించారు. ఆరోగ్య సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు.

# జనగర్జన సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

<u>*తిరుమలగిరి సాగర్, జులై 03, ప్రభాతవార్త:*</u>

తిరుమలగిరి సాగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఖమ్మంలో జరిగే కాంగ్రెస్ జన గర్జన సభకు అదివారం బయలుదేరారు. కాంగ్రెస్ జన గర్జన సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే విచ్చేస్తున్న సందర్భంగా సభకు కాంగ్రెస్ మండల నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సభకు తరలి వెళ్లిన వారిలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శౌరీనాయక్, బిచ్చాలునాయక్, ఉప సర్పంచ్ మునినాయక్, నాగేందర్‌నాయక్, దేవుజనాయక్, బొమ్ము సాయినాయుడు, పాండు, రంగా, దస్రునాయక్, శ్రీనునాయక్, హరినాయక్,



నాగనాయక్, లతీఫ్‌నాయక్, లచ్చునాయక్, రామారావునాయక్, పస్సి నాయక్, కుమార్‌నాయక్, బీమానాయక్, జబ్బార్‌నాయక్, బాలునాయక్ తదితరులు ఉన్నారు.

# ఉన్న ఊరు కన్న తల్లి

<u>*శాలిగౌరారం 02 ప్రభాతవార్త*</u>

ఉన్న ఊరు కన్న తల్లి లాంటిదని కుషాయిగూడ ఏసిపి యాస వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఉట్కూరు గ్రామానికి చెందిన దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు వెంకటరెడ్డిని కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో పునర్నిర్మాణం చేయనున్న శివ ఆంజనేయ దేవాలయం నిర్మాణానికి తన వంతుగా సహాయం అందస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో దేవాలయంతో పాటు విద్యార్థులు చదువుకోవడం కోసం గ్రంథాలయం లాంటివి ఏర్పాటు చేసి గ్రామ యువకులను విద్యావంతులుగా చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ



నిర్మాణ కమిటీ అధ్యక్షులు రంగు ముత్యంరాజు, ప్రధాన కార్యదర్శి కొత్తోజు బ్రహ్మాచారి, కోశాధికారి గుండ్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు రంగు జానయ్య, అన్నెబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నూతన కమిటీల ఎన్నిక

<u>*నాగారం 02 ప్రభాతవార్త*</u>

నాగారం మండలంలోని డి.కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలైన యూత్ కాంగ్రెస్ కమిటీలను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దందోలు రాజు, ఉపాధ్యక్షులు గుండెబోయిన మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గైగుళ్ల నవీన్, కోశాధికారి జాటోత్ కలింగర్, కార్యదర్శి మొదల మధు, సోషల్ మీడియా కన్వీనర్‌గా దేవరకొండ మహేష్‌లను ఎన్నుకున్నారు. ఎన్ఎస్‌యుఐ నూతన కమిటీ అధ్యక్షులుగా మోదాల విజయ్, ఉపాధ్యక్షులుగా పడిశాల రఘు, వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమల్ల సృజన్, కార్యదర్శి గైగుల్ల సైదులు, కోశాదికారి అనిల్‌నాయక్, సోషల్ మీడియా ఇన్‌చార్జి రావుల ఉమేష్‌లను నూతన గ్రామ కమిటీలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండం మల్లేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ



అధ్యక్షుడు గైగుల్ల నాగయ్య, దేవరకొండ మల్లయ్య, కాసం భిక్షం, సంపేట యాకయ్య, వెంకటనర్సు, ప్రకాష్, అంజయ్య, కిరణ్, సురేందర్, నరేందర్, సతీష్, గిరి, వెంకన్న, నవీన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీని పరామర్శించిన పాత్రికేయులు

<u>*పెన్‌పహాడ్, జూలై 2, ప్రభాతవార్త:*</u>

మండల ప్రజా పరిషత్ అద్యక్షులు నెమ్మాది బిక్షం వేడమ కాలుకు కొంక్కి నరంతెగి ఇబ్బంది పడుతుండగా శనివారం సూర్యాపేట శివ జ్యోతి ఆసుపత్రిలో డాక్టర్ రమేష్ నాయక్ శాస్త్ర చికిత్స నిర్వహించగా ఆదివారం మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయ బృందం సబ్యులు ఎంపీపీని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో ప్రెస్ క్లబ్ అద్యక్షులు ఒగ్గు సోమన్న, గౌరవ అద్యక్షులు దనియాకుల వెంకటేశ్వర్లు, గౌరవ సలహా దారులు చలిగంటి పుల్లయ్య, చట్టు వెంకటేశ్వర్లు, సభ్యులు తుమ్మకొమ్మ సంజయ్, మచ్చ మహేష్, మీసాల నాగయ్య, నన్నెపంగా నవీన్, బొల్లికొండ వీరస్వామి, గంగారపు



హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీని పరామర్శించిన మంత్రి త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

<u>*పెన్‌పహాడ్, జూలై 2, ప్రభాతవార్త:*</u>

మండల ప్రజా పరిషత్ అద్యక్షులు నెమ్మాది బిక్షం సూర్యాపేట శివజ్యోతి ఆర్థోపెటిక్ హాస్పటల్‌లో శనివారం సాయంత్రం ఎడమ కాలుకు తెగిన కొంక్కి నరానికి డాక్టర్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో శాస్త్ర చికిత్స నిర్వహించగా ఎంపీపీని ఆదివారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి స్తానిక శాసనసబ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆసుపత్రి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బిక్షం త్వరగా కొలుకొనేలా వైద్యం అందించాలని డాక్టర్ రమేష్ నాయక్ సూచించారు. ఎంపీపీని పరామర్శించిన వారిలో నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, మామిడి అంజయ్య, జీడీ బిక్షం, వెన్న సీతారాంరెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, అనంతుల



శ్రీనివాస్‌గౌడ్, గంగారపు శ్రీనివాస్, నీలాల సతీస్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

<u>*అడ్డగూడూరు 02 ప్రభాతవార్త*</u>



మండల కేంద్రానికి చెందిన వేముల ఎల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో ఆదివారం వారి కుటుంబానికి బాలెంల సైదులు రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కురాకుల యాదగిరి, తుప్పతి బీరప్ప, రాములు, పవన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

<u>*శాలిగౌరారం 02 ప్రభాతవార్త*</u>



శాలిగౌరారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా మండలంలోని గురజాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా దునక వెంకన్న, చామల మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బచ్చు ఆంజనేయులు, కోశాధికారి గుండ్ల రాంమూర్తి, మహిళ కో ఆర్డినేటర్ యారాల పద్మ, జిఎంటి కో ఆర్డినేటర్ సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, జోన్ చైర్మెన్ శంబులింగారెడ్డి, పెద శ్రీనివాస్, రాంరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

# ఖమ్మం జనగర్జన సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



<u>*ఆత్మకూర్ఎస్, జూలై 2, ప్రభాతవార్త:*</u>

ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు తెలంగాణ జన గర్జన కాంగ్రెస్ పార్టీ మహాసభకు ఆదివారం ఆత్మకూర్ మండంలోని గ్రామాల నుండి బారీగా తరలివెళ్లారు. పార్టీ అద్యక్షులు కందాల వెంకటరెడ్డి, తుమ్మల పెన్‌పహాడ్ సర్పంచ్ ఎల్లాచారి మిడతనపల్లి సర్పంచ్ మంగమ్మ ఉపేందర్‌రెడ్డి ముక్కుడుదేవులపల్లి సర్పంచ్ మనిషా, మదు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మహాసభకు తరలివెళ్లారు.

# పైపు లీకేజీతో చేరిన మురికినీరు

<u>*ఆత్మకూర్ఎస్, జూలై 2, ప్రభాతవార్త:*</u>



మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో తాగు నీటిని అందించే ట్యాంకు వద్ద పైపులైను లీకై నీరు ఏర్పడుతుంది. గత నాలుగు రోజులు ఈ పైపులైను లీకైన మురుకి నీటిని గ్రామంలోని అన్ని ఇళ్లకు సరపరా అవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ట్యాంక్ నుండి గ్రామానికి వెళ్లే నీటి పైపులైను లీకై అక్కడే ఉన్న బురద నీరు అదే పైపులైన్ ద్వారా గ్రామంలోని ఇళ్లకు సరపరా అవుతుందని ఈ మురికి నీరే అన్ని ఇండ్లకు రావడంతో ఆ నీటినే ఉపయోగించాల్సి వస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే అధికారులు లీకేజీ మరమ్మతులు చేపట్టిన నివారణ చర్య చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పూసల కుల సంఘానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలో పూసల కుల సంఘానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు జిల్లా పూసల కుల సంఘం నాయకులు వినతిపత్రం అందించారు.జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు.అలాగే భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య నాయకులు కూడా జిల్లా కేంద్రంలో సంఘ భవనానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూసల సంఘం కుల పెద్దలు సభ్యులు ఉన్నారు.

# పొంగులేటిని సన్మానించిన గజ్జెల స్వామి

**కాంగ్రెస్‌లో చేరికపై అభినందనలు తెలిపిన స్వామి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామి సన్మానించి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా అభినందనలు తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జనగర్జన సభకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో ఆదివారం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పెద్ద ఎత్తున తన భారీ అనుచరులతో కాంగ్రెస్ పార్టీ చేరి తెలంగాణలో పార్టీకి మరింత బలాన్ని ఇచ్చారని స్వామి కాంగ్రెస్ సభకు హాజరై స్వయంగా శ్రీనివాస్‌రెడ్డిని కలిసి అభినందించారు.స్వామి వెంట అయితరవేణి కొమురయ్య,నందిరెడ్డి,గొల్లపల్లి సంతోష్ తదితరులున్నారు.

# ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

ఆర్యవైశ్యుల చిరకాల కోరికైన ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, పేద ఆర్యవైశ్యులకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేయాలని జిల్లా ఆర్యవైశ్య నాయకులు మహంకాళి రాజన్న, కంటాల శ్రీనివాస్, జక్కు పద్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు జరిగిన ఒకరోజు నిరాహారదీక్షలో జిల్లా ఆర్యవైశ్య నాయకులతో కోరుట్ల నియోజకవర్గ ఆర్యవైశ్య రాజకీయ కమిటీ కన్వీనర్ మానుక ప్రవీణ్‌కుమార్, కోరుట్ల ఆర్యవైశ్య సంఘ నాయకులు సంఘీభావం తెలిపి, నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

# వైభవంగా వాణినగర్ పద్మశాలి పోచమ్మ బోనాలు

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ పద్మశాలి పోచమ్మ బోనాల ఉత్సవం ఆదివారం వైభవంగా జరిగింది.ప్రతి ఇంటి నుంచి ఒక బోనం ఎత్తుకున్న మహిళలతో బోనాల సందడి నెలకొంది. తెల్లవారుజామున నుంచే బోనాలను తీర్చిదిద్దిన స్థానిక మహిళలు పెద్ద ఎత్తున అమ్మ వారికి బోనాలను సమర్పించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌లు ప్రత్యేక పూజలు జేశారు. భక్తి పారవశ్యాలతో నిండిన వాతావరణంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతలు బోనం ఎత్తుకొని అక్కడి పండుగకు



మరింత శోభను తెచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో అన్ని కులాల సభ్యులు పోచమ్మ బోనాలను తీయడం దశాబ్దాలుగా వస్తున్న ఆన వాయితీ, పోచమ్మ బోనాలను తీసి తమ మొక్కు లను సమర్పిస్తూ పండుగలా జరుపుకోవడం శోభానిస్తోంది.ఇందులో పాల్గొనడం తమ అదృష్టమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. అమ్మవారి కృపతో అందరూ సుఖ సంతో షాలతో ఉండాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరుకు న్నారు. అనంతరం జెడ్పి చైర్‌పర్సన్ వసంతసురేష్ మాట్లా డుతూ ఉమ్మడి రాష్ట్రంలో మన పండుగలకు అంత ప్రాధా న్యత ఉండేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనం తరం ప్రభుత్వ సహకారంతో ప్రతి పండుగ వేడుకలా జరుగు తోందన్నారు. పోచమ్మ తల్లి దయతో అందరూ సుఖ సంతో షాలతో ఉండాలని దావ వసంత కోరు కున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్,వాణి నగర్ పద్మశాలి సేవా సమితి సభ్యులు కొక్కుల ప్రభాకర్,గుగ్రం రాము,చెన్న చంద్రయ్య,చెన్న రఘు,వాసం రఘు, జుంజూరు శ్రీహరి,చెన్నూరి సత్య నారాయణ, కటుకం రవీందర్ సేవా సమితి సభ్యులు, బోనమెత్తిన మహిళలు,పిల్లలు పాల్గొన్నారు.

# గడప గడపకు బిజెపి అధికారం దిశగా బిజెపి

**బిజెపి మా నినాదం**
**డబుల్ ఇంజన్ సర్కారే మా ధ్యేయం**
**బిజెపి పాలనలోనే అభివృద్ధి సాధ్యం**
**మహాజన్ సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో పన్నాల తిరుపతిరెడ్డి**

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామంలో 247,248 బూత్ మహాజన్ సంపార్క్ అభి యాన్ కార్యక్రమ నిర్వహించడం జరిగింది.దేశం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతూ నరేంద్రమోడీ 9 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా ఇంటింటికి వెళ్లి బిజెపి ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పనులను ప్రజలకు వివరిస్తూ ప్రజలయొక్క అభిప్రా యాలను సేకరిస్తూ ముందుకు సాగు తున్నారు. ప్రజలు కూడా మోడీ ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరు కుంటు న్నారు. ఇలాంటి మార్పు రావాలన్నదే బిజెపి యొక్క లక్ష్యమని,వచ్చే ఎన్నికల్లో బిజెపి తప్పకుండా అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్ర మంలో జగిత్యాల జిల్లా ఇంచార్జీ శేఖర్,జగిత్యాల అర్బన్ మండల ఇంచార్జీ జున్ను రాజేందర్,జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు గడ్డం రాంరెడ్డి,రూరల్ మండలం అధ్యక్షులు



నలువాల తిరుపతి,జగిత్యాల అర్బన్ యువ మోర్చా అధ్యక్షులు బొల్లం అజయ్‌కుమార్,అర్బన్ మండల ఉపాధ్యాక్షులు తెనుగు సాయికృష్ణ,ఎస్టీ సెల్ అధ్యక్షులు ఆలుగొండ దాసరి ప్రసాద్, దన పూనేని నితిన్, వినయ్, పంబాల రాజ నర్సయ్య, ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్దులకు వరం-రివర్స్ మార్టిగేజ్

*జగిత్యాల,ప్రభాతవార్త :*

సీనియర్ సిటిజన్స్‌కు పోషణ,ఆర్థికావసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు.ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేతాజీ కాలేజి సమావేశ మందిరంలో రివర్స్ మార్టిగేజ్ అనే వయోవృద్దుల పోషణ కోసం బ్యాంకు నుండి అప్పు పొందే విష యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ వయోవృద్దుల పోషణ రక్షణ,సంక్షేమ చట్టం 2007 నియామావళి 2011 మేరకు తల్లిదం డ్రులను పట్టించుకోకుండా,వారిని సంర క్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి అయిన ట్రిబ్యునల్ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట ఉన్న ఆస్తిని,



బ్యాంకులో రివర్స్ మార్టిగేజ్ చేయించి ప్రయో జనాలు పొందేలా చేస్తారన్నారు.ఆ తల్లిదండ్రుల మరణాంతరమే వారి వారసులు ఆ మరణించిన సీనియర్ సిటిజన్లు తీసుకున్న అప్పును వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లిస్తేనే ఆ వారసుల పేరిట బ్యాంకు ఆ ఆస్తిని బదిలీ చేస్తుందని,ఆ వారసులు అప్పు చెల్లించ దానికి నిరాకరిస్తే అప్పుడు ఆ బ్యాంకు వారు ఆ ఆస్తిని వేలం వేసి విక్రయించగా వచ్చిన డబ్బును అప్పు,వడ్డీ తీసుకొని మిగిలిన డబ్బులు ఆ వారసులకు అందజేస్తారని తెలిపారు.ఈ రివర్స్ మార్టిగేజ్ అప్పును ఆదాయంగా పరిగణించరని, కాబట్టి ఆదాయపు పన్ను చెల్లించా ల్సిన అవసరం సంబందించిన సీనియర్ సిటిజన్స్‌కు లేదని అశోక్‌కుమార్ వివరించారు.ఈ సమా వేశంలో జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్, జగిత్యాల పట్టణ కార్యదర్శి మానాల కిషన్, జిల్లా కోశాధికారి వి.ప్రకాష్,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,పిసి హన్మంత్‌రెడ్డి, ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.అశోక్ రావు, సత్య నారాయణ,మహిళా కార్యదర్శి జి.రాజ్‌గోపాల్‌చారి, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేది రాజ్ మోహన్, నల్లా లక్ష్మి నారాయణ,సైఫోద్దిన్ మెట్‌పల్లి అధ్య క్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌదాల కమలాకర్, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు కె.గంగాధర్,దేవేంధర్‌రావు,ఎక్బాల్ సయ్యద్ హుస్సేన్,కొండాపూర్ యాకూబ్, పాల్గొన్నారు.

# సారంగాపూర్‌లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల శక్తి కేంద్రం పరిధిలో పోచంపేట,కోనాపూర్,పెంబట్ల గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్,శక్తి కేంద్రం ఇంచార్జీ బద్దెల గంగరాజం ఆధ్వర్యంలో పిఎం నరేంద్రమోడీ 9 ఏండ్ల పాలనలో జరిగిన అభివృద్ది కార్యక్రమాలు గురించి ప్రజలకు కరపత్రాల ద్వారా ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులు డా.శైలేందర్‌రెడ్డి,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు డా.భోగ శ్రావణి,మండల విస్తారక్ జక్కుల నిఖిల్,జిల్లా యువమోర్చా అధ్యక్షుడు రేంటం జగదీష్,స్థానిక బూత్ అధ్యక్షులు తోపారపు రాజేష్,నిమ్మల ఉదయ్,బొడ్డుపల్లి శేఖర్,తెలు నరేష్,మండల ఉపాధ్యాక్షులు దోసారపు సువర్ణ,ముద్దం శ్రీనివాస్,మండల బిజెపి కోశాధికారి బొమ్మకంటి ప్రమోద్,మండల దళిత మోర్చా అధ్యక్షులు మోదిగం మల్లేషం,జిల్లా మహిళ మోర్చా కార్యవర్గ సభ్యులు పోతుగంటి మమత,మండల సోషల్ మీడియా కన్వీనర్ హరీష్‌చారి, మండల మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు గంగాధరిజ్యోతి, రామగిరి మల్లీశ్వరి,స్థానిక యువకులు,మహిళలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషిచేయండి

**- దామెర సత్యం**

వేములవాడ, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా కృషిచేయాలని దామెర సత్యం పిలుపునిచ్చారు. వేములవాడలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రాంబాబు అధ్యక్షతన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిదని, ఈ నియోజకవర్గంలో పార్టీ పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామ మండల, పట్టణ కమిటీలను వెంటనే నియమించుకుని పార్టీ కార్యక్రమాలను విస్తృతపరచాలన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. దక్షిణ కాశీగా పేరొందని ఈ శైవ క్షేత్రాన్ని అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలన్నారు. వేములవాడ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయ అభివృద్ధికి 500 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారే తప్ప కేటాయింపులు జరగలేదన్నారు. ఇప్పటికైనా నిధులు కేటాయించి వెంటనే ప్రతిపాదనలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. అభివృద్ధి పనులు వేగిరం కాకుంటే పక్షం రోజుల్లో టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేపడతామన్నారు. ఈ సమావేశంలో చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జి జంగం అంజయ్య, ఎస్సీ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు బోలుమల్ల సదానందం, పార్టీ రాష్ట్ర నాయకులు ముంజ ఉమేందర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్, పార్టీ నాయకులు వలీ మహమ్మద్, గిన్నె రవీందర్, ఎం.అంజయ్య, రామస్వామిగౌడ్, వెంకయ్య, రాములు, ప్రశాంత్ శ్రీనివాస్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఈ సమావేశంలో వేములవాడ పట్టణ అధ్యక్షునిగా ముప్పిడి శ్రీధర్, వేములవాడ మండల అధ్యక్షునిగా చింతలకోటి రామస్వామిగౌడ్, కోనరావుపేట మండల పార్టీ అధ్యక్షుడిగా ఎం.అంజయ్యలకు నియామక పత్రాలు అందించారు. సమావేశం అనంతరం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తొలిసారి వేములవాడకు విచ్చేసిన దామెర సత్యంకు పార్టీ నాయకులు శాలువా కప్పి సత్కరించారు.

# నూకలమర్రిలో మేరా బూత్ సబ్సే మస్బూత్ కార్యక్రమం

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో మేరా బూత్ సబ్సే మస్బూత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భూపాల్‌లో మేరా బూత్ సబ్సే మస్బూత్ కార్యక్రమాన్ని సుమారు 10 లక్షల బూత్ కమిటీలతో లైవ్‌లో నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో బూత్ కమిటీలు పటిష్టపరచాలని గ్రామంలో ప్రతి ఒక్క కార్యకర్త వారి యొక్క బూత్ కమిటీలను పటిష్టంగా తయారు చేయాలని కోరుతూ మొన్నటికి మొన్న ఇంటింటి ప్రచారం మరియు కరపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వారి సమస్యలపై పోరాడాలని ప్రతిఒక్క కార్యకర్త వారి బూతు స్థాయిలో సేవా కార్యక్రమాలు చేయాలని రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరేయబోతుందన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో మన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రజలందరూ కూడా మార్పు దిశగా ప్రయాణిస్తున్నారని, బిజెపి వైపే వారి ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త మోడీ ఆశయాలతో మన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సూచనలతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, ఎంపిపి బండ మల్లేశం, పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, గ్రామ బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్, ఉప్పుల గౌతం, శక్తి కేంద్రం ఇంచార్జి సామోజి గౌతం, బీజేవైఎం మండల అధ్యక్షులు జంగం వంశీ, నాయకులు పర్శరాం, మధు, పరమేష్, మల్లికార్జున్, వెంకటేష్, అనిల్, నూకలమర్రి బిజెపి గ్రామ కమిటీ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రుద్రంగి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న చల్మెడ లక్ష్మీనరసింహరావు

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి పర్యటనలో భాగంగా ఆదివారం శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత చల్మెడ లక్ష్మీనరసింహరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహరావును ఘనంగా సన్మానించి స్వామివారి చిత్రపటం అందజేశారు. దేవస్థానం చైర్మన్ కొమిరె శంకర్ దేవస్థాన సమస్యలను వారితో చర్చించారు. రుద్రంగి బిఆర్ఎస్ నాయకులతో మండల రాజకీయాల గురించి చర్చించారు. రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాల గురించి చర్చించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఎంపిటిసి మంచె లావణ్య రాజేశంను పరామర్శించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహించడం లేదని ప్రజల ఆరోగ్యం కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాడిశెట్టి ఆనందం, కేసిరెడ్డి నర్సారెడ్డి, ఉప్పులూటి గణేష్, మోతె నర్సయ్య, మాడిశెట్టి ప్రభాకర్, పాల నర్సయ్య, సావనపెల్లి నారాయణ, మంచె రమేష్, కాసోజి గణేష్, దాసరి గంగరాజం పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనమెత్తి శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయం నుండి బద్దిపోచమ్మ ఆలయం వరకు డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనం నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురిసి పాడి పంటలు సమృద్ధిగా పడాలని ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ పవన్ కుమార్, ఎర్ర శ్రీనివాస్, రేనికింది అశోక్, అయిత వెంకటేశ్వర్లు, గుండా అశోక్, మంచల రాజశేఖర్, మోటూరి శ్రీనివాస్, గందె నాగరాజు, గట్టు నగేష్, ఎర్ర మణికంఠ, ఎర్ర అభిషేక్, దిడిగ రమణ, సంతోష్, జిల్లా వేణు, గజవాడ నాగరాజు, మహిళలు తాటికొండ వాణి, ఎర్ర మంజుల, మంచాల సౌజన్య, బొద్దు స్వప్న, జిల్లా హాసిని, శ్వేత, చిట్టిమల్ల వసంత తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో షూటింగ్ ప్రారంభం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలోని మహంకాళి ఆలయం ముందు పట్టణ ఎస్ఐ వెంకటరాజం ఆధ్వర్యంలో ఆషాడమాసం సందర్భంగా కోటి అమూల్య యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో బోనాల పండుగ సాంగ్ షూటింగ్‌ను ప్రారంభించారు. నటీనటులుగా అమూల్య, స్రవంతి, డైరెక్టర్లుగా మారం ప్రవీణ్ కుమార్, కొరియోగ్రాఫర్‌గా గంగా శ్రీకాంత్‌లు సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు.

## బోనాల పండుగకు హాజరైన ఏనుగు మనోహర్‌రెడ్డి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లిలో ఆదివారం పోచమ్మ బోనాల వేడుకలు గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ బోనాల పండుగకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. వారివెంట కౌన్సిలర ఉల జడల లక్ష్మి శ్రీనివాస్, నీలం కళ్యాణి శేఖర్, పల్లపు లక్ష్మణ్, జడల చిన్న శ్రీనివాస్, వాసాల శ్రీనివాస్, చిలివేరి సత్తయ్య, కూరగాయల మల్లేశం, చిలివేరి అనిల్, శేఖర్, మల్లేశం, రాజు, మధు, కట్ట శ్రీనివాస్, శ్రీహరి తదితరులు ఉన్నారు

## అర్హులైన ప్రతి గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలి

చందుర్తి, ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని బిజెపి నాయకులు భూక్య తిరుపతి నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పోడు భూముల పట్టాలు అస్పష్టంగా ఉన్నాయని అధికార పార్టీ నాయకులకు కార్యకర్తలకు పోడు భూముల పట్టాలు అందుతున్నాయని అన్నారు. కొంతమంది గిరిజన నాయకులు మండల సర్వేయర్, అటవీ శాఖ అధికారులను మచ్చిక చేసుకొని పట్టాలు పొందుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన ప్రతి గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని లేనిచో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు.

## నేడే గురుపౌర్ణమి మహోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త :

గురుపౌర్ణమి సందర్భంగా వేములవాడ తిప్పాపూర్ షిరిడీ సాయిబాబా ఆలయంలో సోమవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 5.30ని.లకు సాయిబాబాకు క్షీరాభిషేకం, పుష్పార్చన, ఉదయం 10 నుండి భక్తి సంగీత విభావరి, అన్నప్రసాద వితరణ, మధ్యాహ్నం హారతి నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని షిరిడీ సాయిబాబా సేవా సమితి సభ్యులు కోరారు.

## మన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చిన్నారి వైద్యానికి ఆర్థికసాయం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన ఆవునూరి ప్రశాంత్ నీలిమ దంపతుల 4నెలల పసిబాబు గుండెకు, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడు తుండగా స్పందించిన మన చారిట బుల్ ట్రస్టు సభ్యులు ఆదివారం రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని ఆపరేషన్ నిమిత్తం మన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించి బాబు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ప్రస్తుతం బాలుడు హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆపదలో ఉన్నవారికి ఎల్లప్పుడూ తమ ట్రస్టు సాయం అందించడంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మోటూరి మధు, కొమ్ము నటరాజు, చేపూరి రమేష్, గజ్జెల రాజశేఖర్, విశ్వనాథుల శ్రీనివాస్, కట్ట శ్రీనివాస్, కొమురవెల్లి శివుడు, లాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఐదుగురు...విద్యార్థులు నిల్...

## - కిష్టంపేట జిల్లా పరిషత్ పాఠశాల దుస్థితి

చందుర్తి, ప్రభాతవార్త :








ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక్క అడ్మిషన్ కూడా రాకపోవడం శోచనీయం. గత సంవత్సరం ఇదే పాఠశాలలో 14 మంది విద్యార్థులు నమోదు కావడం జరిగింది. ఈ సంవత్సరం ఆ విద్యార్థులు కూడా ఈ పాఠశాలకు రాకుండా ఇతర పాఠశాలకు వెళ్లారు. దీంతో ఈ పాఠశాలకు కేటాయించిన ఐదుగురు ఉపాధ్యాయులు ఖాళీగానే ఉన్నారు. విలేకరుల బృందం పాఠశాలను సందర్శించగా ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ చూస్తూ కాలక్షేపం చేయడం కనిపించింది. ఐదుగురు ఉపాధ్యాయులు విధుల్లో ఉన్నప్పటికీ ఒక విద్యార్థి కూడా నమోదు కాకపోవడం విశేషం. విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలను గ్రామస్తులు ఇతర అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఉపాధ్యాయులకు వేలాది రూపాయలు వేతనం ఇవ్వగా అందుకు తగ్గట్టుగా పనిచేయక పోవడం ఎంత వరకు సమంజసమని పలువురు చర్చించుకుంటున్నారు. గత సంవత్సరం విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండడంతో ఉపాధ్యాయులను వారంలో మూడు రోజుల పాటు ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపారు. ఈ సంవత్సరం ఈ ఉపాధ్యాయలను ఏ పాఠశాలకు కేటాయించకోక పోవడంతో ఇక్కడే ఉండిపోయారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి స్పందించి విద్యార్థులు లేని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఇతర పాఠశాలకు బదిలీ చేయాలని పలువురు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా సనుగుల గ్రామంలో జలపతి తాండాలో ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు నమోదు కాగా ఒక విద్యార్థి మాత్రమే పాఠశాలకు వస్తున్నారు. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్ శుక్రవారం లీవ్‌లో ఉండగా శ్రీలత అనే ఉపాధ్యాయురాలు విధుల్లో ఉన్నారు. అలాగే దేవుని తండా ప్రాథమిక పాఠశాలలో 17 మంది విద్యార్థులు నమోదు కాగా శుక్రవారం ఏడుగురు విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యారు. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ప్రధానోపాధ్యాయులు రమేష్ సెలవులో ఉండగా మరో ఉపాధ్యాయుడు పాఠశాలకు వచ్చారు. మారుమూల పాఠశాలలో ఉపాధ్యాయులు వంతుల వారీగా విధులు నిర్వహిస్తున్నట్లు ఇక్కడి ప్రజలు తెలిపారు. ఇది ఏమైనా మారుమూల ప్రాంతంలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకపోవడంతో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం అవుతుంది. ఈ విషయమైనా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డిని వివరణ కోరగా ప్రస్తుతం బడిబాట కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా ఉపాధ్యాయులను ఉంచి మిగతా వారిని ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల పనితీరు, సమయపాలనపై దృష్టిసారిస్తామన్నారు.

## జ్ఞాన సంపదను సమాజాభివృద్ధికి వినియోగించాలి

### -వోపా రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ ద్రోణాచారి

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



విద్యతో సంపాదించిన జ్ఞాన సంపదను సమాజాబివృద్ధికి వినియోగించాలని విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (వోపా)రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ ద్రోణాచారి సూచించారు. మానకొండూర్ నియోజకవర్గం వోపా ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఎల్ఎండిలోని తాపాల నృసింహస్వామి వారి ఆలయంలో పదో తరగతిలో అత్యదిక మార్కులు అత్యదిక మార్కులు పొందిన వారికి ప్రతిభా పురస్కారాల కార్యక్రమం నిర్వహంచారు.ఈ సందర్భంగా ద్రోణాచారి మాట్లాడుతూ నిరుపేద విశ్వ బ్రహ్మణుల కోసమే వోపా ను ఏర్పాటు చేమడం జరిగిందని తెలిపారు.వివిధ రకాల కార్యక్రమాలను చేస్తూ జిల్లాలోని నిరుపేద విశ్వ బ్రహ్మణులకు నిస్వార్ధ సేవలు చేస్తున్నవారికి జాతి రుణపడి ఉంటుందని అన్నారు.విద్యతో వినయం,వినయంతో సమాజంలో గౌరవం అబిస్తుందని తెలిపారు.గ్రామాల్లో విశ్వ బ్రహ్మణులు అందరూ సంఘటితంగా ఉంటూ సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడేలా కృషి చేయాలని కోరారు.ముత్తోజు అవినాష్,వెల్ది అక్షయ,పెద్దపల్లి నక్షత్ర లకు మెదటి,ప్రథమ,ద్వితీయ,తృతీయ,పురస్కారాలను అందించారు.ఈ కార్యక్రమంలో వోపా జిల్లా అద్యక్షులు కట్ట విష్ణువర్ధన్,ముగ్దంపూర్ కాలనీ అద్యక్షులు గద్దె సత్యనారాయణచారి, వోపా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య,మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు సుగుర్తిజగదీశ్వరాచారి,సలహాదారులు చిలుముల బాలనాగాచారి,ప్రధాన కార్యదర్శి కొండపర్తి మురళి,ఉపాద్యక్షులు పెద్దప్యాట రాజు,జిల్లావోపా సభ్యులు శ్రీరామోజు సత్యనారాయణ, అనొదరాచారి,కనపర్తి సుధాకర్,రావుల సత్యనారాయణ, వంగళ చక్రపాణి,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఆదివారం గ్రామస్తులందరూ ఐక్యంగా పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. గ్రామంలో గతంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరగగా ఇందులో భాగంగా పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలు నియమ నిష్ఠలతో ఉపవాసం ఉండి ఇంటికో బోనాన్ని డప్పు చప్పుళ్లతో, బైండ్ల పూజారుల విన్యాసాలు, శివసత్తుల ఆటపాటలతో పోచమ్మ తల్లికి నైవేద్యంగా బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి దప్పుల లక్ష్మి మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్ ఉపసర్పంచ్ ముకుందరావు, నాయకులు ఇందూరి రాములు, ఆకుల ఎల్లయ్య, తర్రె లక్ష్మణ్, పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందని సుబ్బు తండ్రి రాములుకు ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. రుద్రవరం గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం ఉరగొండ వెంకటేశ్, పొవారి ప్రశాంత్, ఎరగొక్కుల వెంకవ్వ స్వర్గస్థులయ్యారు. దీంతో వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో పరామర్శించి 25 కిలోల చొప్పున 75 కిలోల బియ్యం వితరణ చేశారు. సర్పంచ్ ఊరడి రాంరెడ్డి తదరపున 25 కిలోల చొప్పున 75 కిలోలు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నడిగొట్ల హరికృష్ణ, వార్డు సభ్యులు తునికి కనకరాజు, అగ్రహారం టెంపుల్ డైరెక్టర్ పార్వతి భూమేష్, ఫ్యాక్స్ డైరెక్టర్ వంకాయల రాజశేఖర్, తాడెం లచ్చయ్య, ఉరగొండ వేణు, ఊరడి రవి, తాడెం శ్రీనివాస్, ఎరుకలి మల్లారెడ్డి, ఉరగొండ ప్రభాకర్,పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని 3వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అధ్వర్యంలో పోచమ్మ బోనాలను నిర్వహించారు.మహిళలు పోచమ్మ తల్లికి బోనాల నిర్వహించారు.వార్డులోని ప్రజలందరు అంగరంగ వైభవంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరు సుఖ సంతోషలతో ఉండాలని కోరినట్లు తెలిపారు.వర్షాలు సకాలంలో పడాలని అన్నారు. మన సంస్కృతి,సంప్రదాయలను కాపాడుతూ అషాడమాసంలో నిర్వహించే బోనాల పండుగ విశిష్టత భావితరాలకు తెలిసేలా వేడుకలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే బోనాల పండుగ ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రాంమోహన్, గీతనగర్ అభివృద్ధి కమిటి అధ్యక్ష కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎనికైన నాయకులను సన్మానించిన తీగల శేఖర్ గౌడ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల ఇంచార్జి 2 సారి ఎన్నికైన అవునూరి దయాకర్ రావుని పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్ శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా తీగల శేఖర్ మాట్లాడుతూ పార్టిని బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడేపు లక్ష్మినారయణ, భాస్కర్, సత్యనారయణ, సత్యం, అయిబ్‌కాన్ జ్ఞానేశ్వర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి, స్నేహారెడ్డి, కోమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పట్నాల వేడుకల్లో పాల్గోన్న కవ్వంపల్లి

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ పట్నాల వేడుకల్లో ఇన్‌చార్జీ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గోన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల కుల దైవమైన పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.5వేలు ఆర్దిక సాయం ముదిరాజ్ సంఘం నాయకులు సిల్ల రాములు,సభ్యులు,మనోహర్,,రాజమల్లు,సిల్ల కుమార్,తునికి స్వామీ,యూత్ సభ్యులు సిల్ల గంగాధర్,వినోద్,జంగపల్లి రమేష్,కాంగ్రేస్ డివజన్ ప్రెసిడెంట్ రమేష్ నాయకులు గోపు మల్లారెడ్డి,గూడ కనకయ్య,కంది శ్యామ్ సురేందర్ రెడ్డి,ముంజ శ్రీకాంత్,కొమ్మ శ్రీనివాస్,సింగం శ్రీనివాస్,బుర్ర లక్ష్మణ్,ముంజ లక్ష్మణ్ తదితరులు పాల్గోన్నారు.

## పొంగులేటిని సన్మానించిన గజ్జెల స్వామి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామి సన్మానించి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా అభినందనలు తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జనగర్జన సభకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో ఆదివారం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పెద్ద ఎత్తున తన భారీ అనుచరులతో కాంగ్రెస్ పార్టీ చేరి తెలంగాణలో పార్టీకి మరింత బలాన్ని ఇచ్చారని స్వామి కాంగ్రెస్ సభకు హాజరై స్వయంగా శ్రీనివాస్‌రెడ్డిని కలిసి అభినందించారు.స్వామి వెంట అయితరవేణి కొమురయ్య,నందిరెడ్డి,గొల్లపల్లి సంతోష్ తదితరులున్నారు.

# బోథ్ పేరుకే పెత్తనం

## -అభివృద్ధిలో శూన్యం

బోథ్,ప్రభాతవార్త:

జిల్లాకే వెన్నుముక బోథ్ నియోజక వర్గం. అలాంటిది తరాలు గడుస్తున్నా నాయకులు మారుతున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా బోథ్ మండల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. అభివృద్ధి అంటే గ్రామ గ్రామాన రోడ్డు మార్గాలు లాభదాయకమైన పథకాలేనా. ఏండ్లు గడుస్తున్నా మండలంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నోచుకోని స్థితిలో ఉంది. విద్యార్థులు, యువకులు క్రీడలు ఆడేందుకు క్రీడా మైదానం కూడా లేకపోయింది. కోర్టు భవనం లేక కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా అద్దెకు ఉన్న కోర్టు భవనాలు మారుస్తూ వస్తున్నారే తప్ప సొంత కోర్టు భవనం ఇదిలో అదిగో అంటున్నారే తప్ప ఇప్పటి వరకు ఎలాంటి భవన నిర్మాణం ఊసే లేదు. ఇక ఫైర్ ఇంజన్ లేక ప్రతి ఏడాది నిరుపేద గుండెల్లో గుబులు మొదలవుతుంది. వేసవి వచ్చిందంటే అటు పంట పొలాల్లో ఇటు నివాస గృహాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించి కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఫైర్ ఇంజన్ తెప్పించే ప్రయత్నంలో కూడా నాయకులు విఫలవుతున్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకొని మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు నూతన



భవన నిర్మాణానికి పిటిషన్ దాకాల జాడే లేదు. ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయంలోనే ఉన్న ఎస్టీఓ కార్యాలయం కూలిపోయి కొన్ని సంవత్సరాలు గడుస్తుంది. తప్పేది లేక వ్యవసాయ మార్కెట్ కార్యాల యంలోని ఒక భవనంలో ఉంటూ విధులు నిర్వ హిస్తున్నారు. అలాగే నూతన రిజిస్ట్రేషన్ భవన నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు గృహ ప్రవేశం కూడా చేయకుండా సొంత భవనం ఉండి కూడా అద్దె భవనంలోనే విధులు నిర్వహి స్తున్నారు. ఇవి ఇలా ఉంటే రెవెన్యూ డివిజన్ పంచాయతీ, డీఎస్పీ కార్యాలయం, ఆర్అండ్బీ భవన్, ఇచ్చోడ మండలానికి తరలించిన వివిధ కార్యాలయాలపై నాయకులకు పట్టింపు ఏది. పార్టీ నాయకులు ఇరువర్గాల పోరులో చూపించే శ్రద్ధ మండలంలోని కార్యాలయాలపై చూపిస్తే బోథ్ అభివృద్ధి బాటలో నడిచేది మండలంలోని ఒక గ్రామమైన సొనాల గ్రామాన్ని గ్రామస్తులందరూ కలిసి ఒక తెలంగాణ ఉద్యమంల నిరాహార దీక్షలు చేసి ఆత్మధైర్యంతో అన్నింటిని ఎదుర్కొని సొనాల గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని ఇటీవలే ఆసిఫాబాద్ సభకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లగా గ్రామాన్ని మండలంగా ప్రకటించినట్లు తెలుస్తుంది. ఏది ఏమైన రానున్నన నాలుగైదు నెలలలో ఎలక్షన్ కోడ్ మొదలవుతుంది. నాయకులు తమ ప్రచారంలో బిజీగా ఉంటారు. పార్టీ టికెట్ ఎవరిని వరిస్తుందో గెలిచి ఎవరు నియోజక వర్గాన్ని శాసిస్తారో గాని ఎలక్షన్ సమయంలో ప్రచారానికి వచ్చే నాయకులను మాత్రం బోథ్ మండల ప్రజలు గట్టి సమాధానం చెప్పే




సమయం కోసం ఎదురు చూస్తున్నట్లు సమాచారం.

## ఐటీడీఏ పీఓగా చాహత్ భాజ్‌పేయ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఉట్నూర్ ఐటీడీఏ నూతన ప్రాజెక్టు అధికారిగా చాహత్ భాజ్‌పేయ్ నియమితు లయ్యారు. ఈమేరకు ఆదివారం ఉదయం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు ఉట్నూర్ ఐటీడీఏ పీఓగా పనిచేసిన వరుణ్‌రెడ్డి నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ అవడంతో పాటు ఇంచార్జి పీవోగా కొన సాగుతున్నారు. దీంతో నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి భార్య ఆసిఫాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఛాహత్ భాజ్‌పేయ్ రెగ్యులర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీచేసింది. ఉట్నూర్ ఐటీడీఏకు రెగ్యులర్ పీవోను నియమించడంపై ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఐటీడిఏ పీవోగా చాహత్ బాజ్‌పాయి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

ఆసిఫాబాద్ జిల్లా స్థానిక సంస్థల అధికారి (అదనపు కలెక్టర్) చాహత్ బాజ్‌పాయిను ఉట్నూర్ ఐటిడిఏ పీవోగా బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. గతంలో ప్రాజెక్టు అధికారిగా కర్నాల వరున్‌రెడ్డి ఉమ్మడి జిల్లా వాసులకు సేవలందించారు. ఇటీవల ఆయనను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయడంతో ప్రస్తుతం ఇంచార్జి పీఓగా కొనసాగుతున్నారు. తాజాగా ఐటిడిఏ పీవోగా ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్‌ను నియమించారు.

## మహిళా నాయకురాలును సన్మానించిన జడ్పీ చైర్మన్

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :



మున్నూరు కాపు మహిళా విభాగంలో జిల్లా కన్వీనర్‌గా నియమితులైన శంకరమ్మను జడ్పీచైర్మన్ కోవలక్ష్మి అభినందనలు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జడ్పీ చైర్మన్ నివాసంలో రెబ్బెన మండల కోలేటి టౌన్‌షిప్‌కు చెందిన కుందారపు శంకరమ్మ ఇటీవల మున్నూరు కాపు మహిళా విభాగంలో జిల్లా కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ శాలువాతో ఘనంగా సత్కరించారు. గతంలో మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్‌గా పనిచేశారని గుర్తు చేశారు. అనంతరం ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి వేముల సంతోష్, సర్పంచ్ సోమశేఖర్, బీఆర్ఎస్ నాయకులు సంతోష్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి..

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వస్తున్నట్లు గెజిటెడ్ అధికారి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ నాయక్ తెలిపారు. ఆదివారం ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక రోజ్ గార్డెన్‌లో శ్యామ్ నాయక్ సేవ ఆధ్వర్యంలో నిర్వహించిన తన స్వచ్ఛంద పదవి వివరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇంకా 8 సంవత్సరాల సర్వీస్ ఉన్నప్పటికి పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకొని ప్రత్యేక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్లు తెలిపారు. తాను సైతం ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని ఉన్నత స్థాయి చేరుకున్నామని గుర్తు చేశారు. చదువుతోనే అన్ని సాధ్యమవుతాయని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారని, దాన్ని ప్రతీ




ఒక్కరు పాటించాలన్నారు. తాను 2003 నుండి జిల్లాలో ఉద్యోగం చేస్తున్నాని జిల్లా ప్రజలు 2009లో తన భార్య రేఖ నాయకలన ఎమ్మెల్యేగా నిడితే ఓట్లు వేశారని మూడో స్థానం ఇచ్చారని గుర్తు చేశారు. తర్వాత వచ్చిన ఎన్నికల్లో జడ్పీటిసిగా అతిపెద్ద మెజార్టీతో గెలిపించారని తన భార్య రాజకీయ అరంగ్రేట్రం ఆసిఫాబాద్ కేంద్రంగా జరిగిందని ఆసిఫాబాద్‌ను తాను ఎప్పటికి మర్చి పోలేనని అన్నారు. ఆమె బాటలో తాను నడస్తున్నట్లు వివరించారు. ప్రజలు ఆశీర్వదిస్తే పేద పాలిట పోరాటం చేయడానికి సిద్దంగా ఉన్నానని తెలిపారు. జిల్లాతో తనకున్న అనుబందాన్ని గుర్తు చేశారు. అనంతరం శ్యాం నాయక్ సేన ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించగా పలువురు రుద్యోగ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన జడ్పీటిసి ఎన్జీవో సంఘం జిల్లా నాయకులు రాజశేఖర్, ఫృథ్వీ, బీసి సంఘం నాయకులు రూప్నర్, మధు, శ్రీనివాస్, డిటిఓ కార్యాలయ ఏవో అరుణబాయి, యూటిఎఫ్ నాయకులు, హేమంత్ షిండే, ఉషన్న, మైనార్టీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న గురుపౌర్ణమి వేడుకలు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని గండిరామన్న దత్తసాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. 72 గంటల అఖండ సాయినామస్మరణతో ఆదివారం ఆలయ ప్రాంగణం మారుమ్రోగిపోయింది. ఆలయ సింగిల్ ట్రస్ట్ చైర్మెన్ లక్కాడి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం రోజు ఉదయం బాబాకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి మధ్యాహ్న హారతి అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. వేడుకలకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులు హాజరవుతారని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై బాబాకృపకు పాత్రులు కావాలని కోరారు.

## వసతి భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో గల శ్రీ గజ్జలమ్మ ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన రెండు వసతి గదులను జుట్టు నారాయణ, నరేంధర్‌ల జ్ఞాపకార్థం దాతలు ఆదిలాబాద్ మున్సిపల్ కమీషనర్ శైలజ, ఎస్‌టియు నిర్మల్ జిల్లా అధ్యక్షులు జుట్టు గజేంధర్ నిర్మించిన రెండు వసతి గదులను ఆదివారం రోజు ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆప్క గజ్జారాం, స్థానిక సర్పంచ్ సమత వెంకటేష్, జడ్పీటిసి కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, జుట్టు మహేంధర్, మాజీ పిఎసిఎస్ చైర్మెన్ జుట్టు లక్ష్మణ్, గ్రామ పెద్దలు, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్జలమ్మ ఆలయంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రత్యేక పూజలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని ప్రజల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ ఆలయంలో ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆదివారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గజ్జలమ్మ అమ్మవారితో పాటు ప్రజలు ముత్యాలమ్మ, మహాలక్ష్మి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వార్లకు నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గురు స్వామి జక్కని గజేంధర్, అర్చకులు నగేష్ ఆధ్వర్యలో అమ్మవార్లకు అభిషేకం, అలంకరణ, పుష్పాభిషేకం, పల్లకిసేవ ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.